ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)
కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.

ప్రచురణార్థము

తేదీ: 17.01.2025

## రైతుల ఫిర్యాదులను వేగంగా పరిష్కారం

- ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్

2025 జనవరి 17వ తేదీన శుక్రవారం తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు, రైతు కూలీలు పాల్గొని వారి ఫిర్యాదులను ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారికి విన్నవించుకున్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారు ఆదేశించారు.

ఏపీ సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అదనపు కమిషనర్ వారి దృష్టికి వచ్చిన ఫిర్యాదులకు అధిక శాతం అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ వారు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రాజధాని ప్రాంత రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1. అమరావతిలో భూమి వ్యవహారాలు = 37
2. ప్రణాళికా విభాగం = 1

ఈ రోజు జరిగిన గ్రీవెన్స్ డేలో మొత్తంగా 38 ఫిర్యాదులు వచ్చినవి. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, పి.పద్మావతి, జి.రవీందర్, ఏ.జి.చిన్నికృష్ణ, బి.సాయి శ్రీనివాస్ నాయక్, సామాజిక అభివృద్ధి విభాగ డీసీడీఓ బి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్,
ఏపీ సీఆర్డీఏ